# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 158 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం, 07 మే 2026 | పేజీలు : 4





టోకెన్ పద్ధతి పక్కాగా

## పాటించాలి

- జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

2



## రైతు డిక్లరేషన్ ..

# ఓ బోగస్..

- రైతులను వంచించిన రేవంత్, రాహుల్
- రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు
- రైతు కూలీలకు రూ.12 వేల హామీ ఏమైంది
- కరోనా కన్నా డేంజర్ కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్‌కు పిండం పెడితేనే.. రైతులకు న్యాయం
- బీఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతు భరోసా ఇచ్చాం..
- రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్

2

రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు. దుక్కిదున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. - మన చౌరాస్తా, వరంగల్



# మళ్లీ అదే తంతు..!

- మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గందరగోళం
- చైర్‌పర్సన్, కమిషనర్‌తో బీఆర్ఎస్ సభ్యుల వాగ్వాదం

*జనగామ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మళ్లీ అదే తంతుకొనసాగింది. గత నెల 30న తొలిసారి ఏర్పాటైన పూర్తి స్థాయి సమావేశం వైస్ కుర్చీ కోసం జరిగిన రగడతో వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే బుధవారం కూడా తొలుత సాఫీగా ప్రారంభమైన సమావేశం వాగ్వాదాలు, ఉద్రిక్తతల నడుమ ముగిసింది.* - మన చౌరాస్తా, జనగామ

3 లో



2 లో

# దేవాదులను పూర్తి చేయండి

- జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా



# రైతు డిక్లరేషన్ .. ఓ బోగస్..

- రైతులను వంచించిన రేవంత్, రాహుల్
- రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు
- రైతు కూలీలకు రూ.12 వేల హామీ ఏమైంది
- కరోనా కన్నా డేంజర్ కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్‌కు పిండం పెడితేనే.. రైతులకు న్యాయం
- బీఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతు భరోసా ఇచ్చాం..
- రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ విమర్శలు

**వరంగల్, మన చౌరాస్తా :** రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందా అని అడిగారు. రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు. దుక్కిదున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని సెటైర్ వేశారు. చెడ్డీ గ్యాంగ్ కంటే డేంజర్ కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. బీఆరఎస్ హయాంలో క్రమం తప్పకుండా రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని 12 రాష్ట్రాలు కాపీ కొట్టా



యని తెలిపారు. గతంలో రైతులు పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యే వారని గుర్తుచేశారు. రైతులకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వార్నింగ్ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారో చెప్పాలని అన్నారు. సమ్మక్క `సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లూ చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపోయిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల కొనుగోలు తెలుసు... ధాన్యం కొనుగోలు తెలియదని ఎద్దేవా చేశారు. బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. యూరియా బస్తాలు ఇచ్చేది తెలియదని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్‌గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34 హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అన్నదాతలందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు.





రైతుల మీద చిత్తశుద్ధి ఉంటే..

# దేవాదుల పూర్తి చేయండి

## జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

**వరంగల్, మన చౌరాస్తా :** ఓరుగల్లులో బుధవారం నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సుకు ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరయ్యారు. ఈ సదస్సుకు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'మేము రైతు సదస్సు పెడితే కాంగ్రెస్ రైతు మేళా పెడతామంటోంది. రైతులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో హాజరైన సభ ఇదే వరంగల్ రైతు సంగ్రామ సదస్సు. గత రెండున్నరేళ్లలో సుమారు 1000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరిగిన రైతు హత్యలే. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన పవిత్ర గడ్డ వరంగల్. రైతు ఉద్యమ స్ఫూర్తి ఇక్కడి నుంచే ప్రారంభమైంది. బీఆర్ఎస్ సభలు పెడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వణికిపోతోంది. ప్రజల మద్దతు ఎవరి వైపు ఉందో కాంగ్రెస్‌కు స్పష్టంగా తెలుసు. కేసీఆర్ జగిత్యాలలో మీటింగ్ పెట్టగానే, అదే రోజు అదే సమయానికి రేవంత్ రెడ్డి సభ పెట్టారు. కేసీఆర్ మీటింగ్‌కు 40 లక్షల మంది వస్తే, కాంగ్రెస్ వాళ్ల మీటింగ్‌కు 4 లక్షల మంది వచ్చారు. రేవంత్ సభ పూర్తిగా ఫ్లాప్ అయింది. మేడిగడ్డ మీటింగ్‌లో ఒక్క ఎకరానికి రైతు భరోసా వేసి మంత్రులు సీఎంతో అలాయ్ బలాయ్ చేసుకుంటున్నారు. ఒక్క ఎకరానికి 6 వేల రూపాయలు ఇచ్చి సిగ్గు శరం లేకుండా అలాయ్ బలాయ్ చేసుకుంటావా? మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు.. నీకు ఏమైనా సిగ్గు శరం ఉందని నేను అడుగుతున్నా? 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ 70 లక్షల మంది రైతులకు 11 విడతల్లో 72 వేల కోట్ల రూపాయలు నేరుగా అందించారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలనలో దేవాదుల నీళ్లు కేవలం 47 వేల ఎకరాలకు మాత్రమే ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక 2014 తరువాత 1500 కోట్లు ఇచ్చి, ప్రపంచంలోనే అత్యంత పెద్ద టన్నెల్‌ను రామప్ప నుంచి ఉనికి చర్ల వరకు తవ్వించి, ధర్మసాగర్ వద్ద మూడు భారీ మోటార్లు ఏర్పాటు చేశారు. సమ్మక్క సాగర్‌ను తుపాకుల గూడెం దగ్గర నిర్మించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక దేవాదుల ద్వారా 3 లక్షల 47 వేల ఎకరాలకు సాగునీరు అందించారు. ఈ ప్రభుత్వం అదనంగా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. తట్టెడు మట్టి తీయలేదు.. జానెడు కాలువ తీయలేదు. మీకు సిగ్గు శరం ఉంటే, రైతుల మీద చిత్తశుద్ధి ఉంటే 2000 కోట్లు ఇచ్చి దేవాదుల పూర్తి చేయండి..' అంటూ విమర్శించారు.



# టోకెన్ పద్ధతిని పక్కగా పాటించాలి

- అకాల వర్షా ల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, మన చౌరాస్తా :** ధాన్యం కొనుగోలు ప్రక్రియ లో ఆలస్యం జరగకుండా టోకెన్ పద్ధతి ని పక్కాగా అమలు చేస్తూ కొనుగోలు ప్రక్రియ సాఫిగా జరిగేలా చూడాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం నర్మేట మండలం బొమ్మకూరులో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్ర నిర్వాహకులకు, రైతులకు పలు సూచనలు ఇచ్చారు. టోకెన్ పద్ధతి ని అమలు చేస్తే ఎలాంటి ఇబ్బందులు రావని, కాంట కరెక్ట్ గా చేసి వెంట వెంటనే కొనుగోలు అయిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. లారీలు సమయానికి రాకపోతే తక్షణమే సమాచారం అందించాలన్నారు. కొనుగోలు అయిన ధాన్యాన్ని మిల్లులకు తరలించని వెహికిల్ యాజమాన్యంపైన తప్పకుండా చర్యలు ఉంటాయన్నారు. కేంద్ర నిర్వాహకులు కొనుగోలుకి సంబంధించిన అన్నీ రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని సరిపడా గన్ని బ్యాగ్ లను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. అనంతరం రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియ పైన వారి అభిప్రాయాలను కలెక్టర్ తెలుసుకున్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్లను కప్పి పెట్టుకోవాలని కలెక్టర్ వారికి సూచించారు.

## ధాన్యం కొనుగోలుపై అత్యవసర సమావేశం



తడిసిన ధాన్యం త్వరగా కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఆందోళన కు గురి కావద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్తో కలిసి సివిల్ సప్లై, వ్యవసాయ, కోఆపరేటివ్, రవాణా, మార్కెటింగ్, డీఆర్డీఏ, మార్క్ ఫెడ్ తదితర శాఖల అధికారులతో గురువారం మినీ కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలుపైన అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం ఉదయం కురిసిన అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యన్ని వెంటనే కొనుగోలు చేసి రవాణలో ఎలాంటి ఆలస్యం లేకుండా మిల్లింగ్‌కు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రతీ కేంద్రానికి ఒక ట్రక్‌ను కేటాయించడం జరిగిందని, ఇంకా అదనంగా కూడా అవసరమైన కేంద్రాలకు ట్రక్ లను పంపించి ట్యాగ్ చేసిన మిల్లులకు కొనుగోలు అయిన ధాన్యన్ని తరలించాలన్నారు. దాన్యం దిగుమతిలో మిల్లర్లు ఇబ్బందులకు గురి చేయకుండా అధికారులు కూడా ప్రతీ మిల్ ని పర్యవేక్షణ చేయాలన్నారు. ఏఈవోలు ప్రతీ కేంద్రాన్ని విజిట్ చేస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫిగా సాగేలా ప్రతీ రోజూ కేంద్రంలో అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో డీసీవో, ఇంచార్జ్ డీఆర్డీఏ, సివిల్ సప్లై డీఎం, మార్కెటింగ్, మార్క్ ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.



# మంత్రి కొండా సురేఖ రాజీనామా చేయాలి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** శ్రీరాముడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని హనుమాన్ భక్తులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడిపై అవమానకర వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ వంటి ఆధ్యాత్మిక మరియు హిందూ దేవాలయాలకు సంబంధించిన కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రి ప్రజల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు. కానీ అలాంటి పదవిలో ఉండి హిందువుల విశ్వాసాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం సమంజసం కాదని మండిపడ్డారు. కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలానికి చెందిన పలువురు హనుమాన్ భక్తులు, యువకులు మరియు హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు. చివరగా శ్రీరాముడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## సురేఖ దిష్టిబొమ్మ దహనం



**భీమదేవరపల్లి :** మంత్రి కొండా సురేఖ శ్రీరాముడిపై అలాగే "జై శ్రీరామ్ అంటే డబ్బులు వస్తాయా" అంటూ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల బీజేపీ నాయకులు బుధవారం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మంత్రి దిష్టిబొమ్మను దహనం చేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడిపై భక్తి భావంతో పలికే "జై శ్రీరామ్" నినాదంపై మంత్రి చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తి హిందూ ధర్మం, దైవ విశ్వాసాల పట్ల గౌరవం లేకుండా మాట్లాడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, మాజీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గండు సారయ్య, దొంగల వేణు, పయ్యావుల రాజు, కంకల సదానందం, అయితే సాయి తేజ, అంబిర్ కవిత, లక్కిరెడ్డి మల్లారెడ్డి, ఆలేరు వికాస్, సింగం రాజేందర్, అఖిల్, సాయి వంశీ పాల్గొన్నారు.

# మళ్లీ అదే తంతు..!

- మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గందరగోళం
- చైర్‌పర్సన్, కమిషనర్‌తో బీఆర్ఎస్ సభ్యుల వాగ్వాదం



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మళ్లీ అదే తంతుకొనసాగింది. గత నెల 30న తొలిసారి ఏర్పాటైన పూర్తి స్థాయి సమావేశం వైస్ కుర్చీ కోసం జరిగిన రగడతో వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే బుధవారం కూడా తొలుత సాఫీగా ప్రారంభమైన సమావేశం వాగ్వాదాలు, ఉద్రిక్తతల నడుమ ముగిసింది. నిర్ణయించిన సమయానికి 10.30 గంటలకు చైర్ పర్సన్ బాలమణి శ్రీనివాస్ సహా తొమ్మిది మంది కాంగ్రెస్ కౌన్సిర్లు, బీఆర్‌ఎస్‌కు చెందిన ముగ్గురు కౌన్సిర్లు హాజరయ్యారు. సమావేశానికి సరిపడా కోరం ఉండడంతో ఎజెండా అంశాలను చదివి వినిపించడంతో కాంగ్రెస్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఇక 11 గంటల తర్వాత మెజార్టీ టీఆర్ఎస్ కౌన్సిర్లు వచ్చారు. ఎజెండా అంశాలపై చర్చను కోరగా చైర్ పర్సన్ బాలమణి మాట్లాడుతూ నిబంధన ప్రకారం ఎజెండా ఆమోదం అయిపోయిందని తెలుపడంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు వాదనకు దిగారు. దీంతో అప్పటిదాకా సాఫీగా ఉన్న సభ ఒక్క సారిగా వేడెక్కింది. చైర్ పర్సన్, కమిషనర్‌తో వాగ్వాదానికి దిగారు.

## కమిషనర్‌తో వాగ్వాదం..

మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి అధికార పార్టీకి మద్దతు ఇస్తున్నాడంటూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు. ఏకంగా ఆయన చాంబర్‌లోకి వెళ్లి వాదనకు దిగారు. దీంతో ఆయన కూడా తాను నిబంధనల ప్రకారం నడుచుకుంటానంటూ గట్టిగా సమాధానం ఇచ్చారు. చాంబర్ నుంచి ఆయన వెళ్లిపోతున్న ఈ క్రమంలో కమిషనర్ వాహనం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. చివరకు సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్సై పోలీసులు వారిని సముదాయించి పంపించారు.





# 'లెనిన్'లో భాగ్యశ్రీ లుక్ విడుదల

'లెనిన్'లో అఖిల్‌తో కలిసి సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే. అఖిల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నారు. భాగ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా టీమ్ ఓ స్పెషల్ పోస్టర్‌తో ఆమెకు శుభాకాంక్షలు తెలిపింది. ఈ సినిమాలో ఆమె భారతి అనే పాత్రలో అలరించనున్నారు. తాజాగా పంచుకున్న పోస్టర్‌లో ఆమె పౌరాణిక లుక్‌లో రాచరికపు దుస్తులు, భారీ ఆభరణాలు ధరించి కనిపించారు. తీక్షణమైన చూపులతో ఉన్న ఈ పోస్టర్ చూస్తుంటే ఆమె పాత్ర చాలా శక్తిమంతంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఈ సినిమా వాయిదా పడనుందంటూ వార్తలు రాగా నాగార్జున తన పోస్ట్‌తో వాటిని ఖండించారు. అనుకున్న తేదీ ప్రకారం జూన్ 26న ఈ సినిమా విడుదల కానున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో కొత్త అఖిల్‌ను చూస్తారని హామీ ఇచ్చారు. తాను ఫస్ట్ కట్ చూశానని అది చూశాకే నమ్మకంతో చెబుతున్నానన్నారు. చిత్తూరు నేపథ్యంలో సాగే కథ ఇది. బలమైన భావోద్వేగాలు, ఆసక్తిని రేకెత్తించే కథనంతో ప్రేక్షకులకు మంచి అనుభూతిని పంచేలా 'లెనిన్' చిత్రం రూపుదిద్దుకొంటోంది.




Printed and Published by UPPALANCHI POORNIMA on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : UPPALANCHI NARENDER. Ph : 8555800812, RNI : TGTEL/25/A4350